# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.08.01.2019.**

## అక్రమ మార్గంలో ఎటువంటి బిల్లులు లేకుండా బంగారాన్ని తరలిస్తున్న ముఠా గుట్టు రట్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

***నిందితుల వద్ద నుండి సుమారు రూ.5.05,98,765/- విలువ కలిగిన 16.617 కేజీల బంగారపు ఆభరణాలు స్వాధీనం***

విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై కమీషనర్స్ టాస్క్‌ఫోర్సును మరింత బలోపేతం చేసి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడుతున్న వారిపై గట్టి నిఘా పెట్టి వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలో ది.08.01.2019న టాస్క్‌ఫోర్సు పోలీసు వారికి రాబడిన పక్కాసమాచారం మేరకు టాస్క్‌ఫోర్సు ఏ.సి.పి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారు తన సిబ్బందితో కలసి విజయవాడ గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధి, బీసెంట్ రోడ్డులోని ఒక లాడ్జి సమీపంలో నలుగురు వ్యక్తులను అధుపులోకి తీసుకుని విచారించగా వారి వద్దనుండి ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ***సుమారు రూ.5.05,98,765/- విలువ కలిగిన 16.617 కేజీల బంగారపు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.***

వివరాలలోకి వెళ్ళితే...ముంబాయికి చెందిన జయేష్ జైన్(42) శిల్పేష్ జైన్(25) అను వారు గత కొంత కాలంగా ముంబాయి కేంద్రంగా చేసుకుని అక్రమ మార్గంలో బంగారాన్ని ముంబాయికు దిగుమతి చేసుకుని అక్కడ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు తదితర ప్రాంతాలలో గల పెద్ద పేరొందిన బంగారు షాపులకు ఎటువంటి డాక్యుమెంట్స్ లేకుండా అక్రమంగా బంగారాన్ని చేరవేస్తూ గవర్నమెంట్‌కు ఎటువంటి జి.ఎస్.టి మరియు ట్యాక్స్ చెల్లించకుండా ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం కలిగిస్తూ అధిక లాబార్జనను గడిస్తున్నారు. ఈ క్రమంలో బంగారం అక్రమం తరలింపు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ ఏసిపి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారు వారిసిబ్బందితో గత కొన్ని రోజుల నుండి ముంబాయికి చెందిన జయేష్ జైన్(42) శిల్పేష్ జైన్(25)లపై గట్టి నిఘాను ఏర్పాటు చేసి వీరు ఏసమయంలో ఏ ప్రాంతాలలో తిరుగుతున్నది, బంగారిన్ని ఎక్కడ నుండి ఎక్కడకు చేరవేస్తున్నది అనే పూర్తి సమాచారాన్ని అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ది.08.01.2019న విజయవాడ, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీసెంట్ రోడ్డు సమీపంలోని ఒక లాడ్జి దగ్గర జయేష్ జైన్, శిల్పేష్ జైన్‌లు విజయవాడకు చెందిన మనీష్ జైన్(44), పంకజ్ జైన్(42)లకు బంగారు ఆభరణాలను విక్రయిస్తుండగా కమీషనర్ టాస్క్‌ఫోర్సు వారు నలుగురిని అధుపులోకి తీసుకుని వీరి వద్దనుండి ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ***సుమారు రూ.5.05,98,765/- విలువ కలిగిన 16.617 కేజీల బంగారపు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.***వారిని విచారించగా వీరు నెలకు ఒక సారి అధిక మొత్తంలో బంగారు ఆభరణాలను విజయవాడ తీసుకుని వచ్చి వీరికి అమ్ముతుంటారు, విజయవాడకు చెందిన మనీష్ జైన్(44), పంకజ్ జైన్(42)లు కూడా వీరి వద్ద బంగారపు ఆభరణాలను కొని గవర్నమెంట్‌కు ఎటువంటి జి.ఎస్.టి చెల్లించకుండా ప్రజలకు ఈ బంగారు ఆభరణాలను మర్కెట్ రేట్ ప్రకారం అమ్మి వారిని మోసం చేస్తూ వీరు వ్యక్తిగత లాభార్జన పొందుతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.

విజయవాడ నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనుల గురించి ఎవరికైనా సమాచారం ఉన్న యెడల పోలీస్ కంట్రోల్ రూమ్ నెం. 2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, "చేరువ" నేర నియంత్రణ అవగాహన రథం లేదా మీ దగ్గరలో ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనంలో విధులు నిర్వహిస్తు సిబ్బందికి గానీ లేదా టాస్క్‌ఫోర్స్ కార్యాలయం ల్యాండ్‌లైన్.0866 2575235కు గాని సమాచారం అందిస్తే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియజేయడమైనది.

--xx--